TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 58 గురువారం, మార్చి 26, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# తెలంగాణలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేదు

- క్యాన్లు, డబ్బాల్లో ఇంధనం నింపుకుంటే చర్యలు తీసుకుంటాం మంత్రి ఉత్తమ్
- వచ్చే 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం
- ప్రజలు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి



**హైదరాబాద్ :**తెలంగాణలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో వచ్చే 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈరోజు డిమాండ్ 17,246 కిలోలీటర్లు కాగా, 17,898 కిలోలీటర్లు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం కారణంగా డిమాండ్ 25 శాతం పెరిగినప్పటికీ, సరఫరా సగటుకు మించి 22 శాతం అధికంగా కొనసాగుతోందని, అదనంగా 16,000 కిలోలీటర్ల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని, 1,200 అదనపు ట్యాంకర్లను రంగంలోకి దించామని పేర్కొన్నారు.ఏ బంకునూ మూసివేయడానికి అనుమతించం : కొన్ని పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు కనిపించడం ట్యాంకర్లు ఇంకా చేరుకోనందువల్లేనని, నిజమైన కొరత కారణంగా కాదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. చాలాచోట్ల ప్రజలు భయంతో ముందు జాగ్రత్త కోసమని క్యాన్లు, కంటెయినర్లలో పెట్రోల్, డీజిల్ తీసుకెళ్లడంపై మంత్రి స్పందించారు. ఇలా క్యాన్లలో తీసుకెళ్లడం చట్టవిరుద్ధమని, అలా చేసినవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ పరిధిలో 596 పెట్రోల్ బంకులు పూర్తిగా నిర్వహిస్తున్నాయని, ఏ బంకునూ మూసివేయడానికి అనుమతించమని ఆయన స్పష్టం చేశారు.వదంతులు పూర్తిగా వాస్తవం : డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్లు కూడా పుష్కలంగా ఉన్నాయని, కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కేంద్రంతో మాట్లాడుతున్నామని ఉత్తమ్ తెలిపారు. చట్టవిరుద్ధంగా నింపిన 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారని గుర్తు చేశారు. స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వులు 60 నుండి 65 రోజులకు సరిపడా ఉన్నాయని, ఓఎన్జీసీ అంతరాయం లేకుండా సరఫరా కొనసా గేలా చూస్తోందని తెలిపారు. కొరత గురించి వస్తున్న అన్ని వదం తులు పూర్తిగా అవాస్తవం అని, అలాంటి ప్రచారాలు విని ప్రజలు ఆందోళన చెందవద్దని ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రేవంత్ రెడ్డిపై పోరాటం చేస్తా..

# జీవన్‌రెడ్డి రాజీనామా!



**జగిత్యాల:** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా అంశంపై మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను కి ప్రత్యేకంగా వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ) విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్–జై సంవిధాన్–జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

# కేంద్ర కేబినెట్ భారీ నిర్ణయాలు

## విమానయాన, భద్రతా రంగాల్లో విప్లవాత్మక మార్పులు!



**న్యూ ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రి మండలి సమావేశంలో దేశాభివృద్ధికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా విమానయాన రంగం మరియు దేశ భద్రతను బలోపేతం చేసేందుకు మొత్తం రూ.30,640 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. ప్రాంతీయ విమానయాన కనెక్టివిటీని పెంచడం, వీసా ప్రక్రియను సులభతరం చేయడం మరియు పర్యావరణ లక్ష్యాలను చేరుకోవడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన ఉద్దేశ్యం.ఉడాన్ పథకానికి రూ.28, 840 కోట్లుసామాన్యుడికి విమాన ప్రయాణాన్ని చేరువ చేసేందుకు ఉద్దేశించిన 'ఉడాన్' పథకానికి కేంద్రం భారీ నిధులను కేటాయించింది. కొత్త ఎయిర్‌పోర్టులు: దేశవ్యాప్తంగా 100 కొత్త విమానాశ్రయాలను అభివృద్ధి చేయనున్నారు. హెలిప్యాడ్లు: మారుమూల ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేందుకు 200 ఆధునిక హెలిప్యాడ్లను ఏర్పాటు చేయనున్నారు.సబ్సిడీ: విమానయాన సంస్థలను ప్రోత్సహించేందుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ) కింద 80-90% వరకు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించారు. దీనివల్ల దాదాపు 4 కోట్ల మంది ప్రయాణికులకు తక్కువ ధరకే విమాన సేవలు అందుబాటులోకి రానున్నాయి.విదేశీ ప్రయాణికుల వీసా మరియు ట్రాకింగ్ వ్యవస్థను ఆధునీకరించేందుకు 3.0 ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.బడ్జెట్: రూ.1,800 కోట్ల వ్యయంతో వచ్చే 5 సంవత్సరాల పాటు ఈ ప్రాజెక్టు కొనసాగుతుంది.ఆధునిక సేవలు: ఇందులో కృత్రిమ మేధస్సు మరియు ఐరిస్ స్కానింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తారు. దీనివల్ల దేశ భద్రత పెరగడమే కాకుం డా, విదేశీ పర్యాటకుల ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ చాలా వేగంగా మరియు సులభంగా పూర్తవుతుంది.పారిస్ ఒప్పందంలో భాగంగా భారత్ తన జాతీయ కర్తవ్య లక్ష్యాలను మరింత పెంచుకుంది. 2035 నాటికి ఉద్గారాల తీవ్రతను 47% తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, శిలాజయేతర ఇంధన సామర్థ్యాన్ని 60% కి పెంచడం మరియు 3.5 నుండి 4 బిలియన్ టన్నుల కార్బన్ సింక్‌ను సృష్టించడం వంటి కీలక లక్ష్యాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.ఈ నిర్ణయాల వల్ల దేశంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు, పర్యాటక రంగం మరియు ఉపాధి అవకాశాలు కూడా భారీగా పెరుగుతాయని కేంద్రం భావిస్తోంది.

## కవిత కొత్త పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు



**హైదరాబాద్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి.ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

# ఆ ఇళ్లను కొత్త వారికి ఇస్తాం



**హైదరాబాద్:** శాసనసభ సమావేశాల్లో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష చేపట్టి, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. అనంతరం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు.ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్ధిదారులు ఆక్యూపై చేయలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యూపై చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్ధిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంత ఖర్చు అయినా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

## ఫార్ములా ఈ రేసు కేసుపై

# కేటీఆర్ సవాలు




**హైదరాబాద్ :**ఫార్ములా ఈ రేసు కేసు పేరిట రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేయడంపై బీఆర్ఎస్ వర్కి ంగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల నాలుగు నెలలై ందని. ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు, యంత్రాంగం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో ఉన్నా.. బ్యాంక్ ద్వారా అధికారికంగా నిధులు బదిలీ చేసిన ఫార్ములా–ఈ అంశం మీద మాత్ర మే కేసు పెట్టగలిగారని తెలిపారు. ఈ ఏసీబీ ఛార్జ్‌షీట్ రేవంత్ ప్రభుత్వం ఎంత నిస్పృహలో ఉందో చూపించడమే కాకుండా, మా హయాం లో జరిగిన మచ్చలేని పాలనకు సర్టిఫికేట్ లాంటిదని ఆయన స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని ఈ ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టం అవుతోందని కేటీఆర్ తెలిపారు. కేవలం అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపామని స్పష్టం చేశారు. ఫార్ములా–ఈ రేస్ ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలిపేందుకు ఉపయోగించిన ?49 కోట్ల బ్యాంక్-టు-బ్యాంక్ నిధుల బదిలీని కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ అంటుందా? అని ప్రశ్నించారు. స్కాంగ్రెస్ నాయకులారా.. రండి చూసుకుందామని సవాలు విసిరారు. అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మంగళవారం కేటీఆర్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన సమయంలోనూ.. తాను మొదటినుంచి చెప్తున్నట్టు ఫార్ములా ఈ రేసు ఒక లొట్టపీసు కేసు మాత్రమేనని ఎద్దేవా చేశారు. ఇక్కడి బ్యాంకు నుంచి పంపిన రూ.45 కోట్లు అకడి బ్యాంకు అకౌంట్‌లో భద్రంగా ఉన్నాయని, ఎకడా నిధుల దుర్వినియోగం జరుగలేదని స్పష్టంచేశారు. ఇందులో ఏమీలేదని ప్రభుత్వమే చార్జిషీట్‌లో ఒప్పుకున్నదని చెప్పారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌పై బీఆర్ఎస్ తెస్తున్న ప్రైవేట్ మెంబర్ బిల్లు నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు మళ్లీ తెరపైకి ఫార్ములా కేసు చార్జిషీట్ తెచ్చారని విమర్శించారు

## అసెంబ్లీని మరో వారం

# పొడిగించాలి



**హైదరాబాద్:** అసెంబ్లీ లాబీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చిట్‌చాట్‌లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తల్లకిందులుగా తపస్సు చేసినా రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కాలేరని, రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం అవుతానని పగటి కలలు కంటున్నారని విమర్శించారు.రేవంత్ రెడ్డికి సవాల్‌దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలంటూ రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, రైతులు సహా అన్ని వర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. డీలిమిటేషన్ వల్ల బీఆర్ఎస్‌కు మేలు జరుగుతుందని, మహిళా రిజర్వేషన్లను తమ పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. కుటుంబ నియంత్రణను పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ఆర్థిక, రాజకీయ నష్టం జరుగుతుందని కూడా ఆయన పేర్కొన్నారు.కేవలం 16వేల ఉద్యోగాలే..ఇక ఉద్యోగాల అంశంపై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిందని వ్యాఖ్యనించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 16,978 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, మొత్తం 16 నోటిఫికేషన్లు మాత్రమే విడుదల చేశారని చెప్పారు. బీఆర్ఎస్ హయాం ఖాతాలో వేసుకుంటోందని ఆరోపించారు. సంక్షేమ బోర్డుల పరిస్థితిపై కూడా హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 33 సంక్షేమ బోర్డులు ఉన్నప్పటికీ, వాటిలో 16కి మాత్రమే కార్యాలయాలు ఉన్నాయని, మిగిలిన 17 బోర్డులకు కార్యాలయాలు కూడా లేవని తెలిపారు. నిధుల్లో 99 శాతం లాప్స్ అవుతున్నాయని, కేవలం 2 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.

## 2029 నాటికి 50 వేల హోటల్ గదులు

## పర్యాటక శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, మార్చి 25:** రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో అమో దం తెలిపిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసారు. 2029 నాటికి 50 వేల హోటల్ గదుల నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. పర్యాటకులకు 10 వేల హోం స్టేలను కూడా అందుబాటులోకి తెచ్చేలా చూడాలని స్పష్టం చేసారు. విశాఖ, తిరుపతిలో అమ్యూజ్‌మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. పర్యా టక శాఖపై సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహి ంచారు. కారావాన్ల రిజిస్ట్రేషన్లు, కారావాన్ పార్కుల ఏర్పాటు అంశంపైనా సీఎం సూచనలు చేసారు. అటవీ, దేవాదాయశాఖల సమన్వ యంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సా హం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని తెలిపారు. ప్రశాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధి ప్రాజెక్టులు 2026 మే నాటికి సిద్ధం చేయాలని తెలిపారు. ఈ 2 పథకాల కింద మరో రూ. 663 కోట్లకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటకశాఖ అధికారులు వివరిం చారు.గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని అధికారు లకు దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరఘా ట్‌తో పాటు హావ్ లాక్ బ్రిడ్జిపై పర్యాటకులను అనుమతించే పనులు ఈ ఏడాది డిసెంబరు నాటికల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. మంత్రి కందుల దుర్గేష్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఆ శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

# డిలిమిటేషన్ ఎవరికోసం?? తెలంగాణ శ్రీనివాస్ నాయక్



**హనుమకొండ జిల్లా మన మహతి న్యూస్ మార్చ్ 25 ప్రతినిధి :-** త్వరలో కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభించబోతుంది ఈ డిలిమిటేషన్ ఎవరికోసం? విధివిధానాలు ఏమిటి? అని సామాజిక జాతీయ భావం గల ఉద్యమనేత, నర్సంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ సందేహంగా ప్రశ్నించారు.. ఈ ప్రజాస్వామ్యపు భారత ప్రజానీకానికి తెలియకుండా.. కులం, మతం,ప్రాంతం, డబ్బు, బ్యూరోక్రసి, నెపోటిజం, హిప్నోటిసం, తియోక్రాటిక్ ఇలా అనేక విధాలుగా మర్మగర్భంగా ముందుకు వెళుతున్నారు అంటే నిమ్నకుల ాలైన వారి ఐక్యతను విచ్ఛిన్నం చేసి విభజించు, పాలించు అనే సందేహం కలుగుతుందని అన్నారు... డిలిమిటేషన్, కమిషన్ కేంద్ర పరిధిలోకి ఉన్నప్పటికీ.. రాష్ట్రస్థాయిలో అధికార పార్టీకి అనుకూలంగా మలుచుకొని ప్రతిపక్ష, మిత్రపక్ష, వామపక్ష ఇలా అనేక విధాలుగా జనాభా ను దృష్టిలో పెట్టుకొని విచ్చినం చేసి వారికి అనుకూలంగా మార్చుకొని అవకాశం ఉంటుందని ఇలా చూస్తే మా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాలను చెట్లపంటి, పుట్లపంటి, బోళ్లపంటి, బొచ్చలపంటి అభివృద్ధికి ఆమడ దూరంలో వెలివేస్తూ మరింత బానిసలుగా మార్చే అవకాశం ఉంటుందని...అలాగే కొన్ని వర్గాల రాజకీయ ఎత్తుగడలను చూస్తే నిమ్న కులాలను విడగొట్టి పాలిం చాలనే దృఢ సంకల్పం కనిపిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 50 లక్షల ఉన్న లంబాడీలు ఏకమై రాజ్యాధికారం దిశగా పయనించాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ సూచించారు.

# రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనికి రూ.70 లక్షల బీటీ రోడ్ ప్రారంభం






**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మార్చ్ 25:** జీహెచ్ఎంసీ నాగారం డివిజన్ పరిధిలోని వార్డు నంబర్ 5లోని రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ సముదాయానికి వెళ్లే ప్రధాన రహదారి సమస్యకు పరిష్కారం లభించింది. సుమారు రూ.70 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన బీటీ రోడ్డును బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, చర్లపల్లి కాంటెస్టెంట్ కార్పొరేటర్ గడ్డం యాదగిరి గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు చాలా కాలంగా రహదారి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వాటిని దృష్టిలో ఉంచుకుని పనులను త్వరితగతిన పూర్తి చేసినట్లు తెలిపారు.నాణ్యమైన రహదారి నిర్మాణంతో స్థానిక నివాసితులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థాని క కాంగ్రెస్ నాయకులు వెంకట్‌తో పాటు డబుల్ బెడ్‌రూమ్ కాల నీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

# హనుమకొండలో ఉద్రిక్త వాతావరణం గిరిజన సంఘ నాయకుల ముందస్తు అరెస్టులు.



**హనుమకొండ జిల్లా మార్చి 25మహతి న్యూస్ ప్రతినిధి :-** హనుమకొండ జిల్లా బంజారాల ఆరాధ్య దైవం, గొప్ప సంఘసంస్కర్త సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని డిమాండ్ చేస్తూ,రాష్ట్రంలోని పేద గిరిజన వర్గాల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మరియు పెండింగ్ స్కాలర్షిప్స్, రియాంబర్స్మెంట్, ఉద్యోగ నోటిఫికేషన్లు తక్షణమే భర్తీ, బ్యాక్లాగ్ ఎస్టీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన డిక్లరేషన్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి గిరిజన సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు చర్యగ కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.గుగులోతు రా జునాయక్ ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్ లను కాకతీయ యూనివర్సిటి పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేశారు. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ ను హనువ ుకొండ సుబేదారి పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అర్ధరాత్రి అరెస్టులతో తమ ఉద్యమాన్ని అణిచివేయలేరని ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకుంటూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి -- డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం







**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ కీసర మార్చ్ 25 :** మార్గమధ్యలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కీసర ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ శివ శంకర్ సూచించారు. బుధవారం కీసర గ్రామ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనదారులకు 'డిఫెన్సివ్ డ్రైవింగ్' మరియు రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ శివ శంకర్, ఎస్ఐ హరిప్రసాద్, ఎస్ఐ జోజీ మాట్లాడుతూ వాహనదారులు పాటించాల్సిన భద్రతా నియమాలను వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు ప్రయాణికులు సీటు బెల్ట్ ధరించాలని సూచించారు.మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయాలు సంభవిస్తాయని, ర్యాష్ డ్రైవింగ్‌ను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. అలాగే వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్ వినియోగం ప్రమాదాలకు దారి తీస్తుందని పేర్కొంటూ, దాన్ని పూర్తిగా మానుకోవాలని సూచించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకుండా ఉండటం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నార.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు - విద్యార్థి లోకం గర్జిస్తోంది




**మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గశీ మాగనూరు మండలం ఎస్ ఎఫ్ ఐ. జిల్లా నాయకులు నాయుము డివైఎఫ్ఐ. జిల్లా అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ..అసెంబ్లీసమావేశాలలో విద్య రంగానికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాకుండ తక్షణమే విద్య రంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిస్కారం చేయాలి ఈరోజు ఎస్ఎఫ్ఐ. ఛలో అసంబ్లీ మూటడి ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా పోలీస్లు ముందస్తుగా తెల్లేవర్ జమున 6.00 సమయంలో అరెస్ట్ చేయడం జరిగింది.అక్రమ అరెస్టులు కాండీంచాల్లి..విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం శాంతియుతంగా సాగుతున్న 'ఛలో అసెంబ్లీ' పిలుపును అణచివేయాలని చూడటం ప్రభుత్వ పిరికిపంద చర్య. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం దుర్మార్గం."మా సంకెళ్లు మీ భయాన్ని సూచిస్తున్నాయి... మా అరెస్టులు మా ఆశయానికి ఇంధనాన్ని ఇస్తున్నాయి!" అరెస్టు చేయడం ద్వారా విద్యార్థుల గొంతు నొక్కలేరు. పోలీసుల లాఠీలు, జైలు గోడలు విద్యార్థి గర్జనను ఆపలేవు. సమస్యలు పరిష్కరించే వరకు మా పోరాటం ఆగదు.
ప్రభుత్వానికి మా హెచ్చరిక: అరెస్టులు ఆపి, విద్యార్థుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి. లేదంటే ఈ ఉద్యమం ప్రతి గడపకూ చేరుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ. మండల నాయకులు అంబ్రెష్ రమేష్ అరెస్ట్ చేయడం జరిగింది.

# సీఎస్ఈలో రావి దీప్తికి పీహెచ్.డీ.



**సంగారెడ్డి, మార్చ్ 25,మన మహతి న్యూస్ :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని రావి దీప్తి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వాహనాల ఇంటర్నెట్ లోకి తెలివిగా చొరబడటాన్ని గుర్తించే వ్యవస్థ (స్మార్ట్ ఇంట్రూషన్ డిటెక్షన్ సిస్టమ్) కోసం సమర్థవంతమైన అభ్యాస-ఆధారిత విధానం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సీఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.హిమబిందు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ దీప్తి పరిశోధన, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంటర్నెట్ ఆఫ్ వెహికల్స్ (ఐవోవీ) పర్యావరణ వ్యవస్థలో చొరబాటు గుర్తింపు విధానాలను బలోపేతం చేయడానికి రూపొందించిన వినూత్న అభ్యాస-ఆధారిత ఫ్రేమ్ వర్కును అందిస్తుందని తెలిపారు. సైబర్ బెదిరింపులను గుర్తించడానికి, నిరోధించడానికి అధునాతన మెషిన్ లెర్నింగ్ పద్ధతులను అన్వయించడం ద్వారా అనుసంధానించిన వాహన నెట్ వర్కుల భద్రత, విశ్వసనీయత, సామర్థ్యాన్ని పెంచడం ఈ అధ్యయనం లక్ష్యమన్నారు.స్మార్ట్ ట్రాన్స్ పోర్టేషన్ సిస్టమ్ లలో సైబర్ సెక్యూరిటీ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను ఈ పరిశోధన ప్రముఖంగా ప్రస్తావిస్తోందని తెలిపారు. సురక్షితమైన, మరింత స్థితిస్థాపకంగా ఉండే తెలివైన చలనశీల మౌలిక సదుపాయాలు (మొబిలిటీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్లను) నిర్మించడంపై విలువైన అవగాహనను కల్పిస్తుందన్నారు.
డాక్టర్ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరిశోధనలో, వృత్తిపరంగా ఆమె మరిన్ని విజయాలను సాధించాలని వారు అభిలషించారు.

# సీతారాముల కళ్యాణోత్సవ ఏర్పాట్ల పరిశీలన



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.శ్రీరామనవమి పండుగ సందర్భంగా మక్తల్ పట్టణంలోని రామ్ లీలా మైదానంలో మంత్రి వాకిటి శ్రీహరి సూచనల మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీతారాముల కళ్యాణోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. బుధవారం ఉదయం మక్తల్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్, గోవిందరావు తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. గతంలో ఎన్నడూ లేనంతగా, సకలహంగులతో భారీ స్థాయిలో ఈనెల 27వ తేదీన రామ్ లీలా మైదానంలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు ఇప్పటికే సూచనలు చేశారని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఏటా నిర్వహించే రాములోరి కళ్యాణానికి మక్తల్ పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి సైతం పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సంగారెడ్డి పురపాలక సంఘం బడ్జెట్ సమావేశం










**సంగారెడ్డి,మార్చ్ 25, మన మహతి న్యూస్ :** సంగారెడ్డి పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం ఛైర్పర్సన్ శ్రీమతి కూన వనిత సంతోష్ అధ్యక్షతన 2026-27 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్, 2025-26 సవరించిన అంచనా బడ్జెట్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.
మొత్తం బడ్జెట్ రూ. 60.75 కోట్లుగా ప్రతిపాదించగా, ఆదాయం-వ్యయం వివరాలను సమావేశంలో వివరించారు.
ఆదాయం వివరాలు:
రెవెన్యూ ఆదాయం రూ. 30.76 కోట్లు కాగా, ఇందులో
పన్నుల ద్వారా రూ. 17.43 కోట్లు
అసైన్డ్ రెవెన్యూ రూ. 1.89 కోట్లు
రెంటల్ ఆదాయం రూ. 4.24 కోట్లు
శానిటేషన్ విభాగం రూ. 92.99 లక్షలు
టౌన్ ప్లానింగ్ విభాగం రూ. 3.76 కోట్లు
ఇంజనీరింగ్ విభాగం రూ. 2.49 కోట్లు
డిపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా రూ. 35 లక్షలు ఆదాయం అంచనా వేశారు.మూలధన ఆదాయం రూ. 29.64 కోట్లు సమకూరుతుందని అధికారులు తెలిపారు.
వ్యయం వివరాలు:
రెవెన్యూ వ్యయం రూ. 30.75 కోట్లు కాగా, ఇందులో
సిబ్బంది వేతనాలకు రూ. 10.92 కోట్లు
శానిటేషన్ నిర్వహణకు రూ. 3.00 కోట్లు
ఇంజనీరింగ్ ు వాటర్ సప్లై నిర్వహణకు రూ. 3.54 కోట్లు
ఇతర పరిపాలనా ఖర్చులకు రూ. 3.48 కోట్లు
విద్యుత్ బిల్లులకు రూ. 2.67 కోట్లు
గ్రీన్ బడ్జెట్‌కు రూ. 3.07 కోట్లు
1/3 మిగులు బడ్జెట్ వ్యయం రూ. 1.30 కోట్లు
ప్రజా సౌకర్యాలకు రూ. 45 లక్షలు కేటాయించారు.
మూలధన వ్యయం రూ. 29.64 కోట్లు గా ఉండగా, ప్రారంభ నిల్వ రూ. 23.28 లక్షలు, మిగులు రూ. 23.87 లక్షలు గా ప్రతిపాదించారు.
ఈ సమావేశంలో ఛైర్పర్సన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షేక్ షఫీ అహ్మద్, కమీషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు లో గవర్నమెంట్ ప్లీడర్ ఛాంబర్ ను బుధవారం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వి.బాల భాస్కర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రారంభించారు.

**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లామన మహతి న్యూస్ మార్చ్ 25 ప్రతినిధి:-**
కూషాయిగూడలో గల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు లో గవర్నమెంట్ ప్లీడర్ ఛాంబర్ ను బుధవారం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వి.బాల భాస్కర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జడ్జి గవర్నమెంట్ ప్లీడర్ కె. రాంచందర్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి అమరావతి, నాల్గవ ఎడిజె డి.కిరణ్ కుమార్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటి సెక్రటరీ రవీందర్, ఫస్ట్ జూనియర్ సివిల్ జడ్జి రాజు, సెకండ్ జెసిజె ప్రశాంతి, మూడవ జెసిజె సరళారేఖ, సీనియర్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బాపిరెడ్డి, జూనియర్ ఎజిపి సునితారాజ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్,యాక్టింగ్ ప్రెసిడెంట్ సంజయ్, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా నిశ్చితార్థం చరణ అరుణ్ ఎస్ వి కన్వర్షన్ హాల్ లో

**హనుమకొండ జిల్లా మార్చ్ 25 మహతి న్యూస్ ప్రతినిధి :-**
పాల్గొన్న ముఖ్య నాయకులు మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్, వి ఎన్ నాయక్, శ్రీరామ్ నాయక్హనుమకొండ వికాస్ నగర్ లో అజ్మీర కళ్యాణి పెద్దన్న కుమార్ సీఐ కుమార్తె చరణ పార్వతి శరత్ ఆదావత్ రిటైర్డ్ ఐఏఎస్ కుమారుడు అరుణ్ ఈరోజు నిశ్చితార్థం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. వేదమంత్రాలతో ఆటపాటలతో నిర్వహించారు ఈ నిశ్చితార్థానికి మాజీ ఎంపీ అజ్మీర ప్రొఫెసర్ శారద సీతారాం నాయక్ దంపతులు, అజ్మీర ప్రమీల శ్రీరాం నాయక్ దంపతులు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీ ఎన్ నాయక్, వాంకుడోత్ వీరన్న నాయక్, లాల్, ఏ ఆర్ నాయక్, వీరమ్మ గోపి సింగ్,లావుడియా పల్లవి రాజు నాయక్, మూడు రమేష్, భూక్య శ్రవణ్ కుమార్, రామ్ కుమార్, పోరిక ఈశ్వర్ సింగ్, వెంకన్న, కిరణ్ కుమార్, రఘుపతి,అనుసూర్య జగ్ మాల్,భానోత్ ఈర్య, భీమా నాయక్, సుధాకర్, రమాదేవి, సునీత, వసంత చీమన్ నాయక్, అరవింద్, సర్పంచ్ గణేష్, ప్రొఫెసర్ బాబులాల్, సములాల్ ప్రొఫెసర్, మోహన్ లాల్, రవినాథ్, పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్ పి, డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, రాజకీయ నాయకులు, వివిధ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు, వివిధ శాఖకు చెందిన వారు మొదలైన వారు పాల్గొని నిశ్చితార్థంలో శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ముఖ్య నాయకులు మరియు బంధుమిత్రులు



# నాగారంలో నిర్వహిస్తున్న మేడ్చల్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ (బాలికలు) స్కూల్ మరియు జూనియర్ కాలేజీ ని సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు.





**మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా మన మహతి న్యూస్ మార్చ్ 25 ప్రతినిధి :-**
చదువు ఒకటే కాకుండా మీ అభిరుచి కి తగినట్టుగా అంశాలను ఎన్నుకొని వాటి పై దృష్టి పెట్టి అందులో నైపుణ్యతను పొంది మీ ప్రతిభను వెబ్ సైట్ ద్వారా కనబరిచే విధంగా చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి విద్యార్థులకు బోధించారు.
బుధవారం కీసర మండలంలోని నాగారంలో నిర్వహిస్తున్న మేడ్చల్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ (బాలికలు) స్కూల్ మరియు జూనియర్ కాలేజీ ని సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహంలో అందుతున్న బోధన పై ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు మీకు ఇష్టమైన స్పోర్ట్స్, గేమ్స్, మీ అభిరుచులలో కూడా మీ ప్రతిభను బయటపెట్టి అందులో కూడా మీరు రాణించేలా మీకు అవసరమైన శిక్షణను అందించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. మీ పై మీకు ఆత్మవిశ్వాసం ఉండాలని, బిడియాన్ని వదిలి మీకు తెలిసిన విషయాన్ని నలుగురిలో మాట్లాడగలగాలని అప్పుడు మీ పై మీకు నమ్మకం కలుగుతుందన్నారు. చదువుతో పాటు మారుతున్న టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో తెలుసుకొని ఎక్కువ శ్రమ పడకుండా స్మార్ట్ వర్క్ చేయాలని తద్వారా టైమ్ సేవ్ అవుతుందన్నారు. ప్రస్తుతం చాట్ జిపిటి, జెమిని, పెర్ప్లెక్సిటి వంటి ఎఐ టూల్స్ ఎక్కువగా వినియోగించడం జరుగుతుందన్నారు. ఎఐ టూల్స్ ద్వారా పెయింటింగ్, వెబ్ డిజైనింగ్, ప్రోగ్రామింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ చాలా అభివృద్ధి చెందిందన్నారు. మంచి అలవాట్లను అలవర్చుకోండి, అవి మీ భవిష్యత్తు ప్రయత్నాలలో ఎల్లప్పుడూ తోడ్పడతాయని, ఆత్మవిశ్వాసంతో ఉండాలంటే మీకు సబ్జెక్ట్ మీద అవగాహన ఉండాలని, సబ్జెక్ట్ అంటే కేవలం అకాడమిక్స్ మాత్రమే కాదని, ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకొని ఆ అంశం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంగ్లీషు బాగా నేర్చుకొని మీరు స్టేజ్ ఫియర్ తొలగించుకోవాలన్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారికి ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని, ఏమైనా కావాలా అని అడుగగా, విద్యార్థినులు ఆడుకోవడానికి పుట్ బాల్, చెస్, కావాలని కోరారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ అవసరమైనవి తప్పకుండా అందిస్తానని అన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ అవసరమైన వాటి కోసం, అలాగే విద్యార్థులు అడిగిన ఆట వస్తువుల ను కలుపుకొని ప్రతిపాదనలు తనకు పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి కాంతమ్మ, కీసర ఎంఆర్ఓయాదగిరిరెడ్డి, ప్రిన్సిపల్ స్వప్న, స్కూల్ టీచర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి సీతక్కకు వినతి.

**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్**
**మాన మహతి న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా.**
గీత కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు వృత్తిరక్షణకై బడ్జెట్లో ప్రత్యక్ష నిధులు కేటాయించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కను కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ అసెంబ్లీలోని తన లాబీలో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని పెన్షన్ 2 వేల నుంచి 4 వేలకు పెంచుతామన్నారని,ఎక్స్ గ్రేషియా పది లక్షలకు పెంచుతామన్నారని,గీత కార్మికులకు రావాల్సిన ఎక్స్ గ్రేషియా డబ్బులు కూడా రెండు సంవత్సరాల నుండి సుమారు 850 మందికి 14 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందని తెలిపారు.గత బడ్జెట్లో కేటాయించిన రూపాయలు 93 కోట్లలో ఈ సంవత్సర కాలంలో సుమారు 14 కోట్లు మాత్రమే ఇచ్చారని మిగతా 76 కోట్ల రూపాయలు ఖర్చు చేయకుండా అలాగే ఉన్నాయని ఆ డబ్బులను ఈనెలాఖరులోగా ఖర్చు చేస్తేనే ఉపయోగపడతాయని లేకుంటే లాప్స్ అయ్యే అవకాశం ఉందన్నారు.కావున తక్షణమే ఆ డబ్బులను కల్లుగీత కార్మిక సంక్షేమానికి ఖర్చు చేసే విధంగా ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే చర్చించి, అదనంగా ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి గీత కార్మి కులను ఆదుకోవాలని మహేష్ గౌడ్ కోరారు.దీనికి గాను మంత్రి సీతక్క మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని పేర్కొన్నారని తెలిపారు.



# ఆల్ ఇండియా బంజారా సేవా సంగం రాష్ట్ర కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందుకున్న డుంగ్రోత్ కిషోర్ నాయక్.




**హైదరాబాద్ మన మహతి న్యూస్ మార్చ్ 25 ప్రతినిధి :-**
రవీంద్ర భారతి హైద్రాబాద్ లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర స్థాయి సదస్సు మోహన్ సింగ్ రాష్ట్ర అధ్యక్షులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ సారధ్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఇట్టి ప్రమాణ స్వీకారకార్యక్రమం లో ముఖ్య అతిథులుగా బంజారా భీష్మ మాన్య అమర్ సింగ్ తిలావత్ మాజీ మినిస్టర్ అయిబస్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అజ్మీర ప్రొఫెసర్ సీతారాం నాయక్, జాతీయ సలహా కమిటీ చైర్మన్ ఏ ఐ బీ ఎస్ ఎస్ రఘు నాయక్ రుదావత్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, డి ఎల్ హెచ్ ఎస్ ఎస్ తెలంగాణ స్టేట్ బంజారా గాంధీ రవీందర్ నాయక్ మాజీ ఎంపీ, మాజీ చైర్మన్ రామచందర్ నాయక్, జాతీయ ఏ ఐ బీ ఎస్ ఎస్ నాయకులు. జే లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర నాయకులు ఏ ఐ బీ ఎస్ ఎస్ మరియు ఉద్యోగ సంఘం నాయకులు ఓయూ విద్యార్థి నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా. డుంగ్రోత్ కిషోర్ నాయక్ నాపై నమ్మకంతో ఇచ్చిన సెక్రెటరీ గా నియమించినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండ కృషి చేస్తానని బంజారా సమాజం కోసం నిరంతరం కృషి చేస్తానని అదేవిధంగా విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని సంఘానికి సేవలు అందిస్తానని నాపై నమ్మకం ఇచ్చిన సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుకున్న డుంగ్రోత్ కిషోర్ నాయక్....




# పచ్చదనం కోసం రోడ్డు డివైడర్ లలో మొక్కలు నాటే కార్యక్రమం





**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవిపల్లి మండలం హమాలీ కాలనీ, బావోజీ తండా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు దుర్గా భవాని, నూతక్కి భవాని ఆధ్వర్యంలో సర్పంచ్ వాంకుడోత్ హథీరామ్ పర్యవేక్షణలో రోడ్డు డివైడర్లో మొక్కలు నాటారు.శ్రీరామ నవమి సందర్భంగా రోడ్డు శుభ్రతతో పాటు పచ్చదనం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణకు సహకరించాలని కోరారు.

# ఉపాధ్యాయ సమస్యలపై టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ ఎంఈఓకు ప్రాతినిధ్యం






**మన మహతి న్యూస్ భద్రాచలం** టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ తరఫున మండల విద్యాధికారి తోటమళ్ళ రమ కు ఉపాధ్యాయ పలు సమస్యలపై ప్రాతినిధ్యం అందించారు. వేసవిలో ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు 3 ఈ.ఎల్స్ మంజూరు చేయాలని,పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొన్న వారికి 2 సి సి ఎల్ లు ఇవ్వాలని కోరారు. జనగణన 2026 విధులకు సీనియార్టీ ప్రాతిపదికన ఎంపిక చేయాలని, దీర్ఘకాలిక అనారోగ్యంతో ఉన్న ఉపాధ్యాయులను మినహాయించాలని విజ్ఞప్తి చేశారు.ఎంఈఓ రమ మాట్లాడుతూ అన్ని సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి ఎస్ వి ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

## కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులపై డిఆర్ఎం పర్యవేక్షణ -- డి.ఆర్.యు.సి.సి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి వినతి



**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం గోపాలకృష్ణయ్య, ఏఆర్ఎం సిపాలి మరియు సికింద్రాబాద్ డివిజన్ అధికారుల బృందం పరిశీలించారు. ప్రత్యేక రైలు ద్వారా చేరుకున్న వారు పనుల పురోగతిని సమీక్షించి, నత్తనడక సాగుతున్న పనులపై కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డి.ఆర్.యు.సి.సి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి అధికారులను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. భద్రాచలం--కొత్తగూడెం ప్రాంతం నుండి తిరుపతి, షిరిడీకి ప్రత్యేక రైళ్లు నడపాలని, గతంలో రద్దు చేసిన మణుగూరు--డోర్నకల్ ప్యాసింజర్ మరియు బెల్గావి ఎక్స్ప్రెస్ రైళ్లను పునరుద్ధరించాలని కోరారు.అలాగే, కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు రాజేంద్రప్రసాద్, పాషా, విశ్వనాథ్, కృష్ణ, సాయి పాల్గొన్నారు.

## సి ఎస్ ఆర్ నిధులతో సాటివారిగూడెం గ్రామ అభివృద్ధికి సహకరించండి: సర్పంచ్ వజ్జ విజయ భాస్కర్ వినతి



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మిదేవిపల్లి మండలం సాటివారిగూడెం గ్రామ పంచాయతీ అభివృద్ధికి నవభారత్ ఇండస్ట్రీ సహకారం కోరుతూ సర్పంచ్ వజ్జ విజయ భాస్కర్ వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో త్రాగునీటి కొరత తీవ్రంగా ఉండటంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పరిశ్రమ సమీపంలో ఉండటంతో కాలుష్య ప్రభావం కూడా ఉందని పేర్కొంటూ, కంపెనీ సీఎస్ఆర్ నిధులతో మౌలిక వసతులు, పాఠశాల అభివృద్ధి, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు అందుబాటులో లేకపోవడంతో వినతిపత్రాన్ని ప్లాంట్ సీఎస్ఓ రమణ రెడ్డికి అందజేశారు.గ్రామ అభివృద్ధి అంశాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. నవభారత్ సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పాల్వంచ టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో ఘనంగా అమరజీవి ఏవీఎస్ 25వ వర్ధంతి



**మన మహతి న్యూస్ పాల్వంచ**
పాల్వంచలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఉద్యమ ధ్రువతార అమరజీవి అప్పారి వెంకటస్వామి (ఏవీఎస్) 25వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి. హరి సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంఘ నిర్మాణం, ఉపాధ్యాయ హక్కుల సాధనలో ఏవీఎస్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏవి భాస్కర్, సోషల్ మీడియా సభ్యులు బి. మంగీలాల్ నాయక్, కోశాధికారి ఎం. రాజులు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ నగర్‌లో సీసీ రోడ్డు పనులు శరవేగంగా



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి దిశగా ఈ పనులు చేపట్టడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.పాలకవర్గ సమన్వయంతో సర్పంచ్ జర్పుల దేవి, ఉప సర్పంచ్ చలమల సంధ్య ఆధ్వర్యంలో పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. గ్రామ అభివృద్ధి కోసం వారు నిరంతరం కృషి చేస్తున్నారని స్థానికులు ప్రశంసిస్తున్నారు.
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పడాల రమాదేవి, జర్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## "అరైవ్ అలైవ్ -- 2026" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు.

**- ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించగలం.**







**సంగారెడ్డి, మార్చ్ 25,మన మహతి న్యూస్ :**
3వ విడత "అరైవ్ అలైవ్ -- 2026" రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఐపిఎస్ ఆదేశానుసారం ఈ రోజు బుధవారం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో "అరైవ్ అలైవ్ -- 2026" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగంగా పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, వాహనాలను నిర్ణీత వేగ పరిమితిలోనే నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఏకాగ్రత కోల్పోయి తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించాలని సూచించారు.ప్రజా ప్రదేశాలలో విద్యార్థులకు, యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడినవి. ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడగలమని వివరించారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, గాయపడిన వారికి తక్షణ సహాయం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంతో అవసరమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

## సెట్విన్ కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి సతీమణి వాకిటి లలితమ్మ

**- విద్యార్థులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచన**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.ప్రత్యేక చొరవతో తన సొంత నిధుల నుంచి మక్తల్ నియోజకవర్గం లో పూర్తి ఉచితంగా సెట్విన్ వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ను ఏర్పాటు చేయగా... కంప్యూటర్ టైలరింగ్ మగ్గం వర్క్ బ్యూటీషియన్ కోర్సులలో 240 మంది విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత సూచించారు. బుధవారం మక్తల్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న సెట్విన్ కేంద్రంను వాకిటి లలిత సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆమెకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం కంప్యూటర్, టైలరింగ్, జర్దోసి మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సులలో ఉచితంగా శిక్షణ పొందుతున్న 240 మంది విద్యార్థులను స్వయంగా కలుసుకొని అందుతున్న శిక్షణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ఉచిత నోట్ బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా వాకిటి లలిత గారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతం నుంచి మహిళలు స్వయం ఉపాధి పొందేందుకుగాను వివిధ విభాగాల్లో మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో ఉచిత శిక్షణను అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు నెలల పాటు శిక్షణ అందించి హైదరాబాద్ సెట్విన్ కేంద్రం చే పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ సర్టిఫికెట్ అందిస్తామని, దీంతో పాటు ఉపాధి పొందేందుకు బ్యాంకు రుణాలు సైతం అందిస్తుందని భరోసా ఇచ్చారు. విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించి, స్వయం ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా సెట్విన్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, మక్తల్ సెట్విన్ ట్రెయినర్లు తిమ్మన్న, వీరమ్మ, స్వప్న ,ఫర్హానా, సిబ్బంది ప్రవీణ్, లక్ష్మీ, స్థానిక వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీ విద్య నిరంజన్ గౌడ్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కారి రవి కుమార్, మార్కెట్ డైరెక్టర్ శాలంబిన్ ఉమర్, నాయకులు నాగరాజు, పూజ శివ, ఓబులేష్ ,కల్లూరి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## భూబకాసురుల గుట్టురట్టు!

**- నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు.. కీసర పోలీసుల చాకచక్యం 9 మంది అరెస్ట్**




**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర, మార్చ్ 25:**
అమాయకుల భూములపై కన్నేసి, నకిలీ పత్రాలతో కాజేయాలని చూసిన భారీ భూకబ్జా ముఠాను కీసర పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఈ ముఠాలో ఒక ఏఎస్ఐ (ఏ ఎస్ ఐ) స్థాయి పోలీసు అధికారి కూడా ఉండటం గమనార్హం. మరణ ధృవీకరణ పత్రాల నుంచి కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ల వరకు అన్నింటినీ ఫోర్జరీ చేస్తూ, యజమానులకు తెలియకుండానే ఆస్తులను రిజిస్ట్రేషన్ చేస్తున్న ఇద్దరు ప్రధాన నిందితులతో సహా పలువురిని పోలీసులు కటకటాల్లోకి నెట్టారు.అసలేం జరిగిందంటే.పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 16, 17 తేదీల్లో కేశబోయిన రమాదేవి, మదాను మాధురి తే మహిళలు తమ భూములను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఫోర్జరీ పత్రాలతో ఇతరులకు బదలాయించారని కీసర పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టారు.అక్రమ మార్గం ఇలా.ఈ ముఠా ప్రధానంగా ఖాళీగా ఉన్న ప్లాట్లను, యజమానులు అందుబాటులో లేని భూములను లక్ష్యంగా చేసుకుంటుంది. మొదట అసలు యజమానుల వివరాలు సేకరించి, వారు చనిపోయినట్లు నకిలీ 'డెత్ సర్టిఫికేట్లు' సృష్టిస్తారు. ఆపై నకిలీ వారసులను పుట్టించి, గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్లు, సేల్ డీడ్ల ద్వారా భూములను తమ అనుచరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయిస్తారు.నిందితుల వివరాలు:రెండు వేర్వేరు కేసుల్లో (జతీ. చీశీ. 241/2026, 248/2026) పోలీసులు నిందితులను గుర్తించారు. మొదటి కేసులో కనకాటి లింగయ్య గౌడ్ (ఏఎస్ఐ), ప్రవీణ్ రెడ్డి, మోడెమ్ సంపత్, కాంబ్లే దీపలను అరెస్ట్ చేయగా.. రెండో కేసులో ఉప్పల వేణు, దొనపాటి వెంకట్ రెడ్డి, గుండిగ జ్యోతి, మదాను ఇన్నయ్యలను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి ఫోర్జరీ చేసిన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.జాగ్రత్త వహించాలి: డిసిపి"భూముల కొనుగోలు విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే లావాదేవీలు జరపాలి" అని మల్కాజిగిరి డిసిపి శ్రీ చ. శ్రీధర్ సూచించారు. కేసును త్వరితగతిన ఛేదించిన జవహర్‌నగర్ ఏసీపీ చక్రపాణి, కీసర సీఐ ఆంజనేయులు, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి బృందాన్ని ఆయన అభిన ఒదించారు. నిందితులను రిమాండ్‌కు తరలించామని, పరారీలో ఉన్న మిగిలిన వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# రక్తదానానికి యువత ముందుకురావాలి: డీఎస్పీ ఆదినారాయణ

**-- యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

రక్తదానం చేయడానికి యువత పెద్ద సంఖ్యలో ముందుకు రావాలని కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పిలుపునిచ్చారు. తద్వారా ప్రమాదంలో ఉన్న వారికి సకాలంలో రక్తం అంది ప్రాణాలు దక్కుతాయని చెప్పారు. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జె. బాలు ఆధ్వర్యంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోగల కొత్తగూడెం ఏరియా హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని డీఎస్పీ ఆదినారాయణ ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజ హితానికి పాటుపడాలని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడవచ్చునని, ప్రతీ ఒక్క వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు జె.బాలు మాట్లాడుతూ ప్రతీ ఇంటి నుండి ఒక్క రక్తదాత ఉండేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఎప్పుడు ఎవరికి ఏ గ్రూపు రక్తం అవసరం వచ్చినా తమను సంప్రదించవచ్చునని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరకకుండా ఎవరూ చనిపోకూడదనేది తమ క్లబ్ ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. కేవలం అవసరమైన సమయంలో రక్త దాతల నుండి రక్తం అడగడమే కాకుండా స్వయంగా ప్రతి




ఒక్కరు రక్తదాతలు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వాస్పత్రుల్లో రక్తదానం చేయాలని, తద్వారా ఆస్పత్రుల్లో ఆయా గ్రూపుల రక్తం నిల్వలు ఉండి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుతాయని అన్నారు. ఇప్పటివరకు తమ క్లబ్ ద్వారా 46,500 మంది బాధితులకు రక్తదానం చేసినట్లు తెలిపారు. అసిస్టెంట్ మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య మాట్లాడుతూ వాహనదారులు రక్షణ చర్యలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరిగిన సందర్భంలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చునని, వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. దాతలు చేసే రక్తదానం ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఈ శిబిరంలో 37 మంది రక్తదానం చేసినట్లు బాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, వీరునాయక్, భరత్, హైమద్ , రమేష్, మహేష్, రాజేష్, జుబ్బు, శుభాని, జయశ్రీ, కమలారాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమికుడు బాలునాయక్ ను అభినందించిన ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ వరుణ్ కుమార్



**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ వరుణ్ కుమార్ కు మొక్కలను బహుమతికి అందించిన యంగ్ ఇండియన్ జాతీయ పురస్కార గ్రహీత, ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్. ఈ సందర్భంగా డాక్టర్ వరుణ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటిని కాపాడాలని అన్నారు. స్వచ్ఛమైన గాలి మొక్కల ద్వారానే అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు బాలునాయక్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వరుణ్ ఆర్థోపెడిక్ ఖలీల్ అహ్మద్, ఇందిరా, అభి, సఫియా, శివ, యువ రాజ్, రామన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు డివిజన్లో అధికారులుగా నియమితులై నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన

**తిరువూరు సబ్ స్పెక్టర్ సెక్టార్ 1- వైవి.శాతకర్ణి!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 26**

తిరువూరు డివిజన్ తిరువూరులో నూతనంగా నియమితులై నూతనంగా బాధ్యతలు చేపట్టిన తిరువూరు రెవిన్యూ డివిజన ల్ అధికారి

ఏ.కుమార్ ని మరియు నూతనంగా తిరువూరు తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన

పి.వైకుంఠ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన తిరువూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వైవి.శాతకర్ణి.

ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో మరియు రోడ్డు భద్రత విషయంలో

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారుల పరిపూర్ణ సహకారాన్ని అర్థించానని తెలిపిన సబ్ ఇన్స్పెక్టర్ శాతకర్ణి.





# తిరువూరు నియోజకవర్గంలో వికృత స్థాయిలో బెల్ట్ షాపులు నిర్వహణలు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.26**




ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగుతోందని,వైన్స్ షాపుల యాజమాన్యం సిండికేట్‌గా ఏర్పడి గ్రామాల్లో అక్రమంగా బెల్ట్ షాపులు నడుపుతున్నారని తిరువూరు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారుబెల్ట్ షాపులు నడుపుతూ ఎమ్మార్పీ కంటే లిక్కర్ బాటిల్ పై 20.నుంచి 30.రూపాయల వరకు అధికంగా వసూలు చేస్తున్నారని, గ్రామాల్లో బెల్ట్ షాపులు నడిపేవారు క్వార్టర్ బాటిల్ పై అదనంగా 50.రూపాయలు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలను దోచుకుంటున్నారని పలువురు వాపోతున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుని లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశారని ఇచ్చినప్పటికీ,ఎక్సైజ్ శాఖ అధికారులు లిక్కర్ సిండికేట్‌తో కుమ్మక్కై సీఎం ఆదేశాలను బేకాతర్ చేస్తున్నారని పలు ఆరోపణ లేకపోలేదు.బెల్ట్ షాపుల కారణంగా తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని గ్రామీణ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తుండగా,ఇప్పటికైనా గ్రామాల్లో విచ్చలవిడిగా ఉన్న బెల్ట్ షాపులను తొలగించాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

# తిరువూరు తంగళ్ళ బీడు లో ప్రభుత్వ స్థలములో అక్రమంగా కట్టిన గుడి పూజా కార్యక్రమం నిర్వహించిన టిడిపి శ్రేణులు

**- టిడిపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఈ అక్రమ గుడి కట్టడాన్ని నిలిపివేసి ఆ ప్రభుత్వ స్థలములో ఆ ఏరియా ప్రజలకు!**

**- కమ్యూనిటీ హాల్ - ఎల్ కే జి - టు 5.వ తరగతి వరకు ఎలిమెంటరీ స్కూల్ నిర్మించాలి!**

**- ప్రతిపక్ష-ప్రజాపక్ష-సామాజిక వేత్త మెహర్ బాబా వాసం!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.26**

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు తంగేళ్ల బీడులో గత కాలంలో ప్రభుత్వం ఆ కాలనీ వాసుల అవసరాల కొరకు కేటాయించిన అనగా కాలనీవాసులు అవసరత కొరకు కమ్యూనిటీ హాల్ ఇంకా వారి ఇతరేతర అవసరాలు నిమిత్తము ఈ స్థలము కేటాయిస్తే గత కాలంలో పరిపాలనలో ఉన్న పార్టీలు ఆ స్థలాన్ని వృధాగా వదిలిపెట్టి అభివృద్ధిని చెయ్యకుండా ఉన్న నేపథ్యంలో కొందరు టిడిపి నాయకులు ఆ గుడి పేరుతో డొనేషన్ల రూపంలో వసూలు చేసి ఆ గుడిని కడుతున్న ఆ నేపథ్యంలోనే ఒక సామాజిక వేతగా ఆ ఏరియా ప్రజల అవసరతలు,బా గోగుల అభివృద్ధిని గుర్తించి ఈ విషయమును కలెక్టర్ వారి దృష్టికి లోకల్ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఆ అక్రమ నిర్మాణాన్ని ఆపుదల చేయడం జరిగింది. ఈ విషయంపై శాసనసభ్యులు నియోజకవర్గంలో మొదలుపెట్టిన మొదటి ప్రజాదర్బార్ లోనే ఈ సమస్యను ఒక సామాజిక వేత్తగా ప్రస్తావించి ఫిర్యాదుని ఇవ్వటం జరిగింది ఈ ఫిర్యాదిలో ఆ అక్రమ నిర్మాణాన్ని తీసివేసి ఆ స్థలంలో ఆ ఏరియా ప్రజల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే,"బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ల పేర్లతో కమ్యూనిటీ హాల్ అదేవిధంగా ఆ ఏరియా ప్రజలకు ఎల్ కే జి



నుండి 5- తరగతి వరకు ఎలిమెంటరీ స్కూల్ కట్టించాలని తిరువూరు నియోజవర్గంలో నిర్వహించిన మొదటి ప్రజాదర్బార్ లో నేటి శాసనసభ్యులకు ఫిర్యాదు చేయడం జరిగింది కానీ ఈరోజు ఆ కాలనీ వాసుల మంచి చెడ్డలు వదిలిపెట్టి కూటమి నాయకులు అంతా కలిసి మరల ఆలయ పునర్ నిర్మాణము పూజ చేయడం తీవ్ర బాధాకరంగా ఉందని ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజికవేత మెహర్ బాబా ఆవేదన వ్యక్తం చెందారు ఆ ఏరియాలో క్రైస్తవులు,ముస్లింలు కూడా ఉన్నారని ఈ నాయకులు మర్చిపోవద్దని ఆ రోజునే శాసనసభ్యులకు



వివరించిన మెహర్ బాబా క్రైస్తవులు,ముస్లింలు వారి సొంత డబ్బులతో స్వతహాగా కొనుగోలు చేసి మసీదులను,చర్చిలను నిర్మించుకుంటే ఈరోజు ఈ కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పేదల కోసం ప్రభుత్వం ఇచ్చిన స్థలములో వారి స్వలాభాల కోసం ఈ గుడిని నిర్మించడం సరైన పద్ధతి కాదని త్వరలోనే ఈ విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు వారి దృష్టికి తీసుకు వెళ్తానని ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజికవేత్త మెహర్ బాబా తెలిపారు.

# పెన్షన్ ఐక్యత వర్ధిల్లాలి పెన్షన్ వ్యాలిడేషన్. చట్టం 2025ను వెంటనే రద్దు చేయాలి.




**మన మహతి. న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర పెన్షనర్స్ సంఘం పిలుపుమేరకు, మక్తల్ మండలం పెన్షనర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం ,బి .భాస్కర్ ఆధ్వర్యంలో ఈ నెల 25న పెన్షన్ వ్యాలిడేషన్ చట్టం 2025 కు వ్యతిరేకంగా 70 మంది పెన్షనర్స్ విశ్రాంత ఉద్యోగులు ,ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి, అంబేద్కర్ చౌరస్తా నుండి పెన్షనర్స్ ఐక్యత వర్ధిల్లాలి, పెన్షన్ వ్యాలిడేషన్ చట్టం 2025ను వెంటనే రద్దు చేయాలి, అను నినాదాలు ఇస్తూ ర్యాలీగా వెళ్లి మక్తల్ తాసిల్దార్ సతీష్ కుమార్ కు పెన్షన్ వాలిడేషన్ చట్టం 2025 ను రద్దు చేయాలని, ప్రధానమంత్రి కి మెమరండం సమర్పించుటకు, మక్తల్ తాసిల్దార్ సతీష్ కుమార్ కు అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం బి. భాస్కర్ అందజేయడం జరిగింది. ఈ కోశాధికారి సిద్ధి లింగయ్య, రాష్ట్ర బాధ్యుడు సూర్య ప్రకాష్, తులసప్ప ఎల్లప్ప, మల్లికార్జున్, సత్యనారాయణ, నరసయ్య, జగదీష్ ,రాములు, శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ మౌలానా, కిష్టయ్య గౌడ్, సిద్ధిరాములు, అశోక్ గౌడ్, నారాయణరెడ్డి, ఆశప్ప, 70 మంది పెన్షనర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా తూర్పు భరత్ సాయి రెడ్డి జన్మదిన వేడుకలు.



**సంగారెడ్డి, మార్చ్ 25, మన మహతి న్యూస్ :**

టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కుమారుడు తూర్పు భరత్ సాయి రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం సంగారెడ్డి లో ఘనంగా జరిగాయి. టీబిఆర్ యువసేన, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ ల ఆధ్వర్యం లో ఈ బర్త్ డే వేడుకలు నిర్వహించారు. భరత్ సాయి రెడ్డి కి శాలువాలు కప్పి, బొకెలు అందించి శుభాకాంక్షలు అందజేశారు.



బాణాసంచా కాల్చి తమ యువనేత జన్మదినం సందర్భంగా సంబురాలు. నిర్వహించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులకు భరత్ సాయి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్ , కిరణ్ గౌడ్, వెంకట్ రాజు,



మహేష్ లతో పాటు కౌన్సిలర్ లు తోపాజి హరీష్, శ్రీశైలం, ప్రసాద్, రమేష్ , కిరణ్, ఫయాజ్, అశ్విన్, శైలేందర్ రెడ్డి, సతీష్, ప్రశాంత్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com